RAYALASEEMA UNIVERSITY, KURNOOL

*DEPARTMENT OF PHYSICAL EDUCATION*

# Felicitation to Medal Winners in All India Inter University Competitions & International Events

## All India Inter University Sepak Takraw Men team Bronze Medalist for the year 2016 – 17



Name of the Teams members:

B Raj Kumar, C Shiva Kumar, B Vinay, M Amruth Kumar, Pavan Kumar

All India Inter University Taekwondo Gold Medalist Mr Farathulla for the year 2014 - 15



Represented India Women Tennis team at Asian Deaf Olympics

Miss Jafreen for the Year 2015-16



# సెపక్‌తక్రా జట్టుకు అభినందనలు

**కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే:** ఎంజేపీ రోహిల్ ఖండ్ విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత అంతర్ విశ్వ విద్యాలయాల సెపక్‌తక్రా క్రీడా పోటీల్లో రాయలసీమ విశ్వవిద్యాలయం క్రీడాకారులు ప్రతిభ చూపి జట్టుకు కాంస్య పతకం సాధించారు. ప్రతిభ కనబరిచిన రాజ్‌కుమార్, శివ, అమృత్, వినయ్, పవన్‌కు రూ.5 వేల చొప్పున ఉపకులపతి వై.నరసింహులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన క్రీడాకారులను విశ్వవిద్యాలయం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందన్నారు. రిజిస్ట్రార్ అమర్‌నాథ్, విద్యాలయ క్రీడల సమన్వయకర్త శివకిషోర్ పాల్గొన్నారు.



**క్రీడాకారులతో ఉపకులపతి వై.నరసింహులు, రిజిస్ట్రార్ అమర్‌నాథ్**

విద్యయా విన్దతే అమృతమ్



పురస్కారం అందుకుంటున్న షేక్ జఫ్రిన్

# క్రీడాకారులకు నగదు పురస్కారాలు

**కర్నూలు (క్రీడలు, బీక్యాంపు), న్యూస్‌టుడే:** జనవరిలో జరిగిన అంతర విశ్వవిద్యాలయ పోటీల్లో రాణించి పతకాలు సాధించిన రాయలసీమ విశ్వవిద్యాలయ క్రీడాకారులకు ఉపకులపతి నరసింహులు నగదు పురస్కారాలు అందజేశారు. అనంతపురంలో జరిగిన లాన్‌టెన్నిస్ పోటీల్లో రాణించిన షేక్ జఫ్రిన్, తైక్వాండాలో రాణించి బంగారు పతకం సాధించిన ఫర్హతుల్లాకు, అదే పోటీల్లో కాంస్యం సాధించిన కవాలి తేజకు వీటిని అందజేశారు. రిజిస్ట్రార్ అమర్‌నాథ్, విశ్వవిద్యాలయం క్రీడల సమన్వయకర్త శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



పురస్కారం అందుకుంటున్న ఫర్హతుల్లా

ఆంధ్రభూమి
గురువారం ఏప్రిల్ 28, 2016 కర్నూలు

# ఆర్‌యూ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేయాలి

★ వైస్ ఛాన్సిలర్ వై.నరసింహులు

కర్నూలు అర్బన్, ఏప్రిల్ 27: రాయలసీమ యూనివర్శిటీ పరిధిలో చదువుతున్న విద్యార్థులు విద్యా, పరిశోధన, క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో తమ ప్రతిభను కనబరిచి వర్శిటీ కర్తీ ప్రతిష్టతలను ఇనుమడింపజేయాలని రాయలసీమ యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ వై.నరసింహులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రాయలసీమ యూనివర్శిటీలోని విసి చెంబర్‌లో వర్శిటీ తరపున జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ మేరకు విసి 2014-15 సంవత్సరంలో జాతీయ తైక్వాండో పోటీల్లో బంగారు పతకం సాధించిన షేక్ ఫర్హతుల్లాకు రూ.10,000, రజత పతకం సాధించిన కావలీ చరణ్‌కు రూ.5,000, 2015-16 సంవత్సరంలో భారత జట్టుకు లాన్ టెన్నిస్‌లో ఏసియన్ డెఫాలంపిక్స్‌లో పాల్గొన్న జాఫ్రీన్‌కు రూ.10,000 నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటీ క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తుండడం హర్షించ దగ్గ విషయమన్నారు. వర్శిటీ పరిధిలోని కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేందుకు తమ ప్రోత్సాహిస్తున్నామని అన్నారు. భవిష్యత్ మరిన్నీ విజయాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.అమర్‌నాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డా.కెవి.శివకిషోర్, పిడి సయ్యద్ ఖలీద్ హసన్ పాల్గొన్నారు.



క్రీడాకారులను అభినందిస్తున్న విసి నరసింహులు

## 12న మాదిగల చైతన్య యాత్ర ప్రారంభం

కర్నూలు ఓల్డ్‌సిటీ, ఏప్రిల్ 27: వచ్చే నెల 12వ తేదిన మాదిగల చైతన్య యాత్రను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి నవీన్ కుమార్ మాదిగ తెలిపారు. బుధవారం స్థానిక ఎమ్మార్పీఎస్ ఆఫీసులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ చైతన్య యాత్ర స్థానిక పాత బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ, కలెక్టరేట్ ఎదుట ధర్నా కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రవి మాదిగ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై (మందకృష్ణ వర్గం) దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపార. అమాయకులైన మాదిగలపై కేసులు పెట్టించడం నీచమైన చర్య అన్నారు.

విద్యయా విన్దతే అమృతమ్